పద్మారావుగౌడ్‌కు శుభాకాంక్షలు

సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ పేరు ఖరారు కావడంతో శనివారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్. – గోల్నాక, మార్చి 23

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం

సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీనివాస్‌గుప్తా

కవాడిగూడ, మార్చి 23 : ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలుపడం అభినందనీయమని అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు.

యువ పురస్కారానికి అబ్దుల్ ఖలీద్ ఆజాద్ ఎంపిక

తెలుగు యూనివర్సిటీ, మార్చి 23 : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం జేఎల్ నరసింహారావు పేరిట అందజేయనున్న యువ పురస్కారానికి ఎండీ అబ్దుల్ ఖలీద్ అజాద్ ఎంపికైనట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా మార్చి 27న ఈ పురస్కారాన్ని ఆజాద్‌కు అందించనున్నట్లు వెల్లడించారు.

సమరయోధుల త్యాగాలు మరువలేనివి

• భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు ఘన నివాళి

కవాడిగూడ, మార్చి 23: భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు వంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. వారి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్, ఏవీ కళాశాల వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. నాడు బ్రిటీష్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తూ దుర్మార్గమైన పాలన కొనసాగించారని, నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్నదన్నారు. కేజ్రీవాల్ వంటి ప్రతిపక్ష నాయకులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా వేధిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్రా రాముగౌడ్, ఎంఏ మాజీద్, అధికార ప్రతినిధులు అక్షయ్, జావీద్ షరీఫ్, దివ్యాంగ కమిటీ చైర్మన్ దర్శనం రమేశ్, ఆప్ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ మల్లంగి, కొడంగల్ శ్రీనివాస్, మౌనిక రాకేశ్ రెడ్డి, అనుజ్ పాల్గొన్నారు.



భోలక్‌పూర్ డివిజన్‌లో భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న హిందూవాహిని సభ్యులు

హిందూవాహిని సభ్యుల ఆధ్వర్యంలో..

భోలక్‌పూర్ డివిజన్ హిందూవాహిని సభ్యుల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ బలిదాన్ దివాస్ కార్యక్రమంలో భాగంగా భోలక్‌పూర్ హౌస్ వద్ద భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్వేశ్వర్, శివ,మణికంఠ, రాఘవేందర్, విశాల్ నీరజ్, మురళి, కేఎం సాయికిరణ్ పాల్గొన్నారు.

స్ఫూర్తితో ముందుకు సాగాలి

భగత్‌సింగ్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ఉత్తమ భవిష్యత్ కోసం ముందుకు సాగాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మార్చి 23 దేశం కోసం భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజగురు ఉరికొయ్యలను ముద్దాడిన దినమని గుర్తు చేశారు.

భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురులకు ఘన నివాళి

అంబర్‌పేట : బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రోహిత్‌రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో అంబర్‌పేట మహంకాళి ఆలయం వద్ద షహీద్ దివస్ నిర్వహించారు. శనివారం భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చుక్క జగన్, నాయకులు దత్తు ముదిరాజ్, సురేశ్, భాస్కర్, మహేశ్, కృష్ణగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, రాజు, రఘునందన్, ఎల్.శ్రీనివాస్, చిట్టిబాబు, రాంరెడ్డి పాల్గొన్నారు.

గాంధీభవన్‌లో...

గాంధీభవన్‌లో భగత్‌సింగ్‌కు నివాళి అర్పిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు టి.కుమార్‌రావు, కార్య దర్శి మణిలాల్‌షా, తదితరులు

భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న గౌతంరావు

దోమలగూడ ఏవీ కాలేజీ వద్ద భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న డాక్టర్ దిడ్డి సుధాకర్, తదితరులు

అబిడ్స్ : భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని నాంపల్లిలోని గాంధీభవన్‌లో నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు టి.కుమార్‌రావు, కార్యదర్శి మణిలాల్‌షా, రాంమోహన్, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, ఎ.భాస్కర్ తదితరులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

గౌలిగూడలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

గౌలిగూడలో...

భగత్‌సింగ్ ఆశయ సాధనకు పాటు పడాలని భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు కోరారు. భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని గౌలిగూడలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భజరంగ్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య శుక్లా, వినయ్ తివారి, యెర్రం శ్రీనివాస్, శ్రీనివాస్‌గుప్తా, రాజేందర్ సింగ్ ఠక్రాల్, రాజశేఖర్, అరుణ్ సింగ్, మోన సింగ్, అశీష్, రాజారాం పాల్గొన్నారు.

ముస్లింజంగ్ వంతెన వద్ద..

గోషామహల్ నియోజకవర్గం బీజేవైఎం కన్వీనర్ సోమ్‌రాజ్ సింగ్, సిద్దుసింగ్, చరణ్‌యాదవ్, సోమేశ్‌యాదవ్, సుమిత్ యాదవ్ శనివారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ముస్లింజంగ్ వంతెన వద్ద లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న బీజేవైఎం నాయకులు

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో...

చిక్కడపల్లి : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య పార్కును నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు భగత్‌సింగ్ సందేశ్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అధిక సంఖ్యలో విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్‌రెడ్డి, లెనిన్, డీవైఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు జావిద్, శ్రీనివాస్, నాగేందర్, ప్రశాంత్, చరణశ్రీ, విజయ్‌కుమార్, మహేందర్, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

తెలంగాణ దార్శనికులు పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డా.ఏనుగు నరసింహారెడ్డి, పి.బడేసాబ్

రవీంద్రభారతి, మార్చి 23 : తెలుగు భాషా చైతన్య సమితి, గోల్కొండ సాహితీ కళాసమితి, తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగుభాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కవితా దినోత్సవం సందర్భంగా డాక్టర్ హారతి ద్వారకానాథ్ రచించిన తెలంగాణ దార్శనికులు పుస్తకాన్ని శనివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాహిత్యవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించి, రచయితను సన్మానించారు. కార్యక్రమంలో డా.అర్ధచంద్రప్రకాశ్‌రెడ్డి, వేమూరి అనంతరామకృష్ణ శర్మ, డాక్టర్ బద్రీనాథ్, శ్రీనివాస్‌యాదవ్, తెలుగుభాషా చైతన్య సమితి అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు.

సకాలంలో వైద్య సేవలు అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి

కవాడిగూడ, మార్చి 23: బీపీ, షుగర్, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ఏ మాత్రం నిరక్ష్యం చేయకుండా సకాలంలో వైద్య సేవలు అందే విధంగా యూపీహెచ్‌సీ వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ జె. వెంకటి అన్నారు. శనివారం ముషీరాబాద్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(యూపీహెచ్‌సీ) భవనంలో ఎన్‌సీడీ, ఆయుష్మాన్ భారత్ పథకాల అమలుపై వైద్య సిబ్బంది ఆశావర్కర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అశ్రిత రెడ్డి, డాక్టర్ సునంద, వైద్యాధికారి డాక్టర్ దీప్తి ప్రియాంక, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

నోరి నరసింహశాస్త్రి పురస్కారం ప్రదానం

ముషీరాబాద్, మార్చి 23 : నోరి నరసింహ శాస్త్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో కవిసామ్రాట్ నోరి నరసింహశాస్త్రి జయంతి సభ, కాళిదాసు విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పెన్నా మధుసూదన్‌కు నోరి పురస్కార ప్రదానం జరిగింది. విశ్రాంత డీజీపీ కె.అరవిందరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పెన్నా మధుసూదన్‌కు నోరి పురస్కారం, రచయిత డాక్టర్ బులుసు అపర్ణకు ప్రోత్సాహక పురస్కారం అందజేశారు. ఆచార్య ముదిగొండ శివప్రసాద్, అమరనాథశర్మ, వీ. వెంకటేశ్వర్లు, శివసేనాని, కళ్యాణ సుందర్, గౌరీశంకర్, శివకుమార్ పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

ప్రజలు పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని దక్షిణ, పశ్చిమ మండలం అదనపు డీసీపీ అశ్వాక్ అహ్మద్ అన్నారు. శనివారం సాయంత్రం గోల్కొండ పోలీస్‌స్టేషన్‌లో మైత్రి, పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు డీసీపీ మాట్లాడుతూ.. గోల్కొండ ప్రాంతం మతసామరస్యంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. సమావేశంలో గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్ పీ. సైదులు,నాయకులు పరమానందం, జైనుల్లాబెదిన్ ఆబేద్, దయానంద్, అక్బర్, స్వరూప, లడ్డుఖాన్ పాల్గొన్నారు. – మెహిదీపట్నం, మార్చి 23

రైతులకు పట్టాలు ఇవ్వాలి..

చిక్కడపల్లి,మార్చి 23 : సాగు భూములు రైతులకు పట్టాలు, పోడు దరఖాస్తు దారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ రైతాంగ సమితి ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం సదస్సును నిర్వహించారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సాగుచేసుకుంటున్న లక్షల ఎకరాల భూములకు పట్టాలు లేవని, వారందరి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో టి.సాగర్ , రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య, గోపాల్ పాల్గొన్నారు.

జీఓ ప్రకారం ఒకేవిధంగా వేతనాలివ్వాలి

అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పి.నారాయణ, తదితరులు

చిక్కడపల్లి, మార్చి 23 : జలమండలిలో ఒకే పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ జీఓ.60 కేటగిరి–2 ఒకే విధంగా వేతనాలివ్వాలని హెచ్ఎండబ్ల్యు, ఎస్‌బీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం నగర సంయుక్త కార్మిక కమిషనర్ శ్యామ్ సుందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. యూనియన్ అధ్యక్షుడు పి.నారాయణ మాట్లాడుతూ.. పర్మినెంట్ ఉద్యోగుల మాదిరిగా ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఓటీ విధానాన్ని అమలు చేయాలన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, రూ. 20 లక్షల ప్రమాద బీమా కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, కుమార్, బాల్‌రాజ్, రమేశ్, బాబు, వీరస్వామి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు దేశాభివృద్ధికి పాటుపడాలి

కాచిగూడ, మార్చి 23 : విద్యార్థులు దేశాభివృద్ధికి పాటుపడాలని బద్రుక కళాశాల పూర్వ విద్యార్థి, నందారి ఈవెంట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధరంపాల్‌సింగ్ మల్హోత్ర అన్నారు. బద్రుక కళాశాల కామర్స్, ఆర్ట్స్ ఆధ్వర్యంలో సతరంగ్ ఫెస్ట్–2024 ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి శ్రీకిషన్ బద్రుక, అభిరామ్‌కృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటయ్య, జానకీరాం పాల్గొన్నారు.

ఒక్కరోజు అవగాహన శిక్షణ సదస్సు

భౌతికశాస్త్రం, ఎలక్ట్రానిక్స్ సహయంతో నాన్ డిస్ట్రక్టివ్ ఎవాల్యూషన్ టెక్నిక్స్ (ఎన్‌డీటీ) ఆవశ్యకత, ఉపయోగాలు, ఉపాధి అవకాశాలపై తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగం, ఎలక్ట్రానిక్స్ విభాగం, ఐఎస్ఎన్‌టీ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో ఒక్కరోజు అవగాహన శిక్షణా సదస్సును ఏఎస్ఎల్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రమా మనోహర్ బాబు, డీఎంఆర్ఎల్ మాజీ డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, ఎన్ఎఫ్‌సీ ఎంఎన్‌వీ విశ్వనాథన్, ఏఎస్ఎల్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ కె.శ్రీనివాస్, తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం వీసీ ప్రొఫెసర్ విజ్జులత, టీఎంవీ స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ సరస్వతమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో టీఎంవీ భౌతిక శాస్త్రం హెచ్‌వోడీ డాక్టర్ నరేంద్ర బాబు, డాక్టర్ రజనీమాలతి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్, మార్చి 23

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా బీజేపీ చర్యలు

అబిడ్స్, మార్చి 23 : ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా బీజేపీ చర్యలు తీసుకుంటోందని టీ పీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీశ్ పేర్కొన్నారు. శనివారం నాంపల్లిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కాంగ్రెస్ బ్యాంకుల ఖాతాలను స్థంభింపచేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం బీజేపీ భయంతోనే కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను స్థంభింపచేశారని ఆరోపించారు. బీజేపీ ఎన్ని ఎత్తులు వేసినా ప్రజలు నమ్మరన్నారు.

నేడు కాపు వధూవరుల పరిచయ వేదిక

కాచిగూడ,మార్చి 23: కాపు క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు బషీర్‌బాగ్ ఫతేమైదాన్ క్లబ్‌లో కాపు వధూవరుల పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు, సెంట్రల్ పీస్ కమిటీ సభ్యుడు, ఈస్ట్‌జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.శరత్‌శ్యామ్ శనివారం కాచిగూడలో విలేకరులకు తెలిపారు.

న్యాయవాదుల సొసైటీ సేవలు అభినందనీయం

నాంపల్లి కోర్టులు, మార్చి 23 (నమస్తే తెలంగాణ) : న్యాయస్థానాల్లో న్యాయవాదులు, కక్షిదారులకు కనీస సౌకర్యాలు కల్పిస్తూ వారి సంక్షేమానికి పాటుపడుతున్న తెలంగాణ న్యాయవాదుల పరస్పర సహాయక సహకార సంఘం (అడ్వకేట్ సొసైటీ) సేవలు అభినందనీయమని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి బి. విజయ్‌సేన్‌రెడ్డి స్పష్టం చేశారు. సంఘం రజతోత్సవాల సందర్భంగా లాల్ బహదూర్ స్టేడియంలో జరుగుతున్న న్యాయవాదుల క్రీడాపోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. న్యాయమూర్తి సురవల్లి నంద మాట్లాడుతూ.. న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్న సమయంలో పోటీల్లో ప్రతి విభాగంలో ఉత్సాహంగా పాల్గొన్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి రేణుక యారా, నాంపల్లి కోర్టుల సెషన్ జడ్జి ప్రేమావతి, రంగారెడ్డి జిల్లా కోర్టుల జడ్జి శశిధర్‌రెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి కోర్టుల జిల్లా జడ్జి వి.ఆర్.మధుసూధన్‌రెడ్డి, సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జి నిర్మల గీతాంబ, న్యాయవాదుల సహకార సంఘం అధ్యక్షులు ఆలుగడ్డల అనిల్‌కుమార్, కార్యదర్శి పొలిశెట్టి రవి, డైరెక్టర్లు మహేశ్‌కుమార్, చింతల కృష్ణ, సభ్యులు కొండూరు వినోద్‌కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

న్యాయవాదుల క్రీడల ప్రారంభంలో పాల్గొన్న జడ్జీలు బి.విజయ్‌సేన్‌రెడ్డి, ప్రేమావతి, రేణుకా యార

సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

మాట్లాడుతున్న గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, మహేశ్ అగర్వాల్

కాచిగూడ, మార్చి 23 : ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు గడిపెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. శనివారం కాచిగూడ గోశాల ఫెడరేషన్ కార్యాలయంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మురళీధర్‌రావు, రవి, భాస్కర్, రమేశ్, వెంకట్, గణేశ్, కిరణ్ పాల్గొన్నారు.

టీఎన్జీవో ఆధ్వర్యంలో అన్నదానం

తన తల్లిదండ్రుల కోరిక మేరకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ అన్నారు. శనివారం ఎంఎ న్‌జే క్యాన్సర్ దవాఖానలో అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 600 మంది రోగి సహాయకులకు అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు కురాడి శ్రీనివాస్, సభ్యులు బి.శంకర్, మహ్మద్ అబ్దుల్ వహీ, ముస్తఫా షరీఫ్, హబీబ్‌చావూష్ మహమ్మద్ అబ్దుల్ ముస్తఫా పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్, మార్చి 23

విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి

కాచిగూడ, మార్చి 23: విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించినప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆర్.సత్యనారాయణ అన్నారు. బర్కత్‌పురలోని అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో జాన్‌కృత్–24 పేరుతో శనివారం సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా వైస్ చాన్సలర్ సత్యనారాయణ విచ్చేశారు. అవంతి కళాశాల ప్రిన్సిపాల్ వీరసోమయ్య, హెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ జయప్రద, డైరెక్టర్ వెంకట్‌రావు, కార్యదర్శి సాయిరాం, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖాన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సుల్తాన్‌బజార్, మార్చి 23 : బస్తీ దవాఖాన ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బస్తీ దవాఖాన ఉద్యోగులు అమ్జాద్ అలీఖాన్, మెతుకు ఉప్పలయ్య అన్నారు. శనివారం తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు. కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్స్, స్టాఫ్ నర్సులకు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేయుచున్న సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగులకు జనవరి, ఫిబ్రవరి వేతనాలు రాలేదని వాపోయారు. ఉద్యోగుల సమస్యలు తెలుపగా కోదండరామ్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలిపారని వారు అన్నారు.

డ్రగ్స్, గంజాయి సరఫరా.. నిందితుడి రిమాండ్

చాంద్రాయణగుట్ట, మార్చి 23 : పాతనగరంలో డ్రగ్స్,గంజాయి సరఫరా చేస్తున్న ఓ నిందితుడిని ఛత్రినాక పోలీసులు అరెస్ట్ చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. శనివారం పురానా హవేలీ కార్యాలయంలో సౌత్ జోన్ డీసీపీ సాయి చైతన్య, అదనపు డీసీపీ షేక్ జహంగీర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగూడ లలితాబాగ్‌కు చెందిన గోస్వామి ఆశీష్ గిర్ బట్టల దుకాణంలో పని చేసేవాడు. చార్మినార్, మంగళ్‌హాట్ ప్రాంతాల్లో రెండు సార్లు డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడి జైలుకు వెళ్లాడు. జైల్లో ఒడిశాకు చెందిన మిలాన్ డెబాంత్, ముంబై వాసి సయ్యద్ అతడికి పరిచయంఅయ్యారు. బయటకు వచ్చిన తర్వాత ఆశీష్ వీరి వద్ద నుంచి డ్రగ్స్ కిలో రూ.8 వేల చొప్పున, సయ్యద్ వద్ద గ్రాము రూ.1500 చొప్పున 18 గ్రాములు కొనుగోలు చేశాడు. గంజాయి కిలో రూ.15 వేలు, ఎండీఎంఏ గ్రాం రూ.4 వేల చొప్పున విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఛత్రినాక ఏసీపీ చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై రాయుడు త్రిమూర్తులు ఉప్పుగూడ జెండా వద్ద ఆశీష్‌ను అదుపులోకి తీసుకున్నారు. కారులో తరలిస్తున్న 6.25 కిలోల గంజాయి,18.750 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు.వీటి విలువ రూ.3, 81,375 ఉంటుందని పోలీసులు తెలిపారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్..

గంజాయిని తరలిస్తున్న ఓ వ్యక్తిని శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. చార్మినార్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు తెలిపిన వివరాల ప్రకారం..

ఉదయం పేట్లబూర్జు మీదుగా పురానాపూల్ వైపు ప్రయాణించే మార్గంలో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేస్తుండగా వెస్ట్ బెంగాల్ మేనకపూర్‌కు చెందిన షేక్ ఆలంరాగా అతని బ్యాగు తనిఖీ చేశారు. బ్యాగులో ఆరు కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించి.. అరెస్ట్ చేశారు.

ఎండీలైన్స్‌లో ఇఫ్తార్

టోలిచౌకి డివిజన్ ఎండీలైన్స్ అక్బర్‌పురలో ఎంఐఎం యువ నాయకులు అబ్దుల్ సలాం ఖాలేదీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌కు కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, ఎంఐఎం కార్పొరేటర్ల ప్రతినిధులు మహ్మద్ హరూన్ ఫర్హాన్, అమీర్, వజీ ఉజ్జమాసిద్ధిఖీ పాల్గొన్నారు. – మెహిదీపట్నం, మార్చి 23

హుండీ లెక్కింపు

మెహిదీపట్నం, మార్చి 23 : గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ ఆలయం హుండీని శనివారం దేవాదాయశాఖ అధికారులు లెక్కించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆరెల్ల జగదీశ్ యాదవ్, ఆలయ ఈఓ శ్రీనివాస్ రాజు, ఇన్‌స్పెక్టర్ సురేందర్, బోనాల కులవృత్తుల సంఘం అధ్యక్షుడు సాయి బాబాచారి, మహంకాళి ఆలయ పూజారి సురేశ్‌చారి ఈ లెక్కింపులో పాల్గొన్నారు. హుండీని లెక్కించగా రూ. 78,104 ఆదాయం వచ్చిందని ఈఓ శ్రీనివాసరాజు తెలిపారు.

ఆప్టోమెట్రి టాపర్ దీపికకు సన్మానం

దీపికను అభినందిస్తున్న కుటుంబసభ్యులు

అంబర్‌పేట, మార్చి 23 : పూణెలోని భారతీ విద్యాపీఠ్ విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఆఫ్ ఆప్టోమెట్రిలో టాపర్‌గా నిలిచిన సి.దీపిక మహారాష్ట్ర గవర్నర్ రమేశ్ బైస్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నారు. ఈ సందర్భంగా దేవరకొండ జిల్లా కోర్టు న్యాయమూర్తి పొట్ట చెన్నయ్య, ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ఎంపైర్, డిఫెన్స్ మెటలర్జీ రీసెర్చ్ లెబరేటరీ రిటైర్డ్ అధికారి చిన్‌శెట్టి బాబురావు, నాంపల్లి క్రిమినల్ కోర్టు సీనియర్ న్యాయవాది విజయలక్ష్మి, సాఫ్ట్‌వేర్ సీనియర్ మేనేజర్ భువనచంద్ర, విద్యుత్ అకౌంట్స్ అధికారి పీఎం రాజు, దీపిక తల్లి సుజాత ఆమెను సన్మానించారు. పేదలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్స చేసి నగరానికి పేరు తీసుకువస్తానని దీపిక తెలిపారు.